CHITTAMMA SONG LYRICS



పల్లవి: పువ్వల్లె నా ప్రేమ తేనూరును ఆ నింగి తేనెల్లు కురిపించును చిట్టెమ్మ ... చిట్టెమ్మ ... కళ్ళల్లో ఏంటమ్మా.. ఆకాశమే లేక చిరుజల్లు ఉందా ఏ గాయం ఎంతైనా అది మానిపోదా చిట్టెమ్మ ... చిట్టెమ్మ ... కళ్ళల్లో ఏంటమ్మా.. చరణం 1: నా దేహమంతా నీ ప్రేమతావే కలాలూ ఏమార్చులే ఎడమైన ప్రేమ తాకింది మంటై దూరాలు పెరిగేనులే నదిలాంటి ప్రేమే పయనాలు ఆపి ఓ ఎండమావైనదే కలలన్ని కరిగి చేజారగానే కలతేమో బ్రతుకైనదే చిట్టెమ్మ ... చిట్టెమ్మ ... కళ్ళల్లో ఏంటమ్మా.. ఆకాశమే లేక చిరుజల్లు ఉందా ఏ గాయం ఎంతైనా అది మానిపోదా చరణం 2 ఏ తీగ వీణా పలికించకుండా రాగాలు వినిపించదే శిశిరాన వాడే చిగురాకులాగా నా ప్రేమ మోడైనదే ఏ జాలి లేని విధిరాత కూడా చేసింది ఈ గాయమే ముడి వేయకుండా ముగిసింది నాడే ఈ ప్రేమ అధ్యాయమే చిట్టెమ్మ ... చిట్టెమ్మ ... కళ్ళల్లో ఏంటమ్మా.. ఆకాశమే లేక చిరుజల్లు ఉందా ఏ గాయం ఎంతైనా అది మానిపోదా చిట్టెమ్మ ... చిట్టెమ్మ ... కళ్ళల్లో ఏంటమ్మా..

Read the original article at:
https://www.lyricsofgana.com/chittamma-song-lyrics

SOCIAL MEDIA

Instagram | Facebook | YouTube